ప్రజాశక్తి

బుధవారం 14 మే 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు







కడతేరిన కలలు..కూలీల కన్నీటి ప్రయాణం..

లారీ ఢీకొని నలుగురు దంపతులు మృతి - అనాథలైన నలుగురు బిడ్డలు

ప్రజాశక్తి - వినుకొండ

తమలాగ తమ పిల్లల జీవితాలు దుర్భర దారిద్ర్యంలో మగ్గకూడదు.. ఎంత కష్టమైనా చేసి వారిని ఉన్నతంగా చదివించాలి.. వారు మంచి స్థాయికి వెళ్తే చూసి ఆనందించాలి.. ఇది జరగాలంటే ఊళ్లో ఏ పని దొరికినా చేయాలి.. ఇక్కడ లేకపోతే పరాయి ఊరైనా వెళ్లి నాలుగు రూపాయలు సంపాదించాలి.. అని భావించిన పేదల కుటుంబాలు నిత్యం రెక్కలు ముక్కలు చేసుకుంటున్నాయి. తమ కలల సాకారానికి చెమటను చిందిస్తున్నాయి.

అయితే వారి కలలే కాదు జీవితాలనే రోడ్డు ప్రమాదం చిదిమేసింది. వేసవిలో కడుపును చల్లగా చేసే కొబ్బరిబోండాలతో వస్తున్న లారీ రెండు కుటుంబాల్లో మంటలు పెట్టింది. బొలెరో వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో నలుగురు మృత్యువాత పడిన ఘటన వినుకొండ మండలం శివాపురం - రామిరెడ్డిపాలెం సమీపంలో గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది.

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం, వీరభద్రాపురం పంచాయతి పరిధిలోని గడ్డమీదిపల్లి గ్రామానికి చెందిన కూలీలు పగడాల రామిరెడ్డి (45), సుబ్బమ్మ (40) దంపతులు, బొట్టు రామాంజి (35), అంకమ్మ (28) దంపతులతో పాటు కన్నెబోయిన నాగమణి, పగడాల శివమ్మ కలిసి బొప్పాయి తోటల్లో కాయలు కోయడానికి బొలెరో వాహనంలో నరసరావుపేటకు మంగళవారం తెల్లవారుజామున బయలుదేరారు. 9 గంటలకు వాహనం జాతీయ రహదారిపై వస్తుండగా శివాపురం - రామిరెడ్డిపాలెం మధ్య గుంటూరు నుండి కర్నూలు వైపు వెళ్తుతున్న కొబ్బరికాయల లోడు లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. సుబ్బమ్మ, అంకమ్మ అక్కడిక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ రామిరెడ్డి, రామంజిని 108 ద్వారా వినుకొండ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని గుంటూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఇద్దరూ మృతి చెందారు. కన్నెబోయిన నాగమణి, పగడాల శివమ్మ, వాహన డ్రైవర్ కదిరి నాగేశ్వరరావుకు వినుకొండలోని ఓ ప్రైవేటు ▶ 2లో





మృతులు సునీత, శ్యామ్‌బాబు, శివ నాగేశ్వరరావు (ఫైల్ ఫొటోలు)

కర్ణాటకలో మృతిచెందిన రాజధాని వాసులకు

అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి - తుళ్లూరు

కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన రాజధాని ప్రాంతం వెంకటపాలెం గ్రామానికి చెందిన సునీత, శ్యామ్‌బాబు, శివనాగేశ్వరరావు మృతదేహాలకు మంగళవారం అంత్యక్రియలు జరిగాయి. సోమవారం వేకువజామున కర్ణాటకలోని చిత్రదుర్గం–మంగుళూరు జాతీయ రహదారిలో ఎదురుగా వస్తున్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టింది. కారులో ఉన్న సునీత, ఆమె కుమారుడు శ్యామ్‌బాబు, తాత శివనాగేశ్వరరావు చనిపోగా డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సునీత భర్త జీవన్‌కుమార్ కాగా వీరికి శ్యామ్‌బాబుతోపాటు అనిల్ అనే మరో కుమారుడున్నాడు. శ్యామ్‌బాబు ఏడాది క్రితం సీడ్ యాక్సెస్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో కాళ్లకు తీవ్ర గాయాలై మంచానపడ్డాడు. అతనికి వైద్యం చేయించేందుకు కర్ణాటకలోని మణిపాల్ ఆసుపత్రికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందడం గ్రామస్తులను తీవ్రంగా కలసివేసింది. కర్ణాటక నుంచి వాహనంలో తెచ్చిన మృతదేహాలకు గ్రామస్తులు, బంధువులు అశ్రునయనాలతో కడపటి వీడ్కోలు పలికారు.



అభివాదం చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

20న ఆటోల బంద్

ప్రజాశక్తి-గుంటూరు

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలు మే 20వ తేదీన చేపట్టిన సమ్మెలో భాగంగా ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలని ఆటో సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, ఎఐటియుసి ఆటో యూనియన్ నగర కార్యదర్శి కురాకుల రాంప్రసాద్, వైఎస్ఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.పవన్ మాట్లాడారు. రవాణా రంగాన్ని బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్పొరేటీకరణ చేసే యత్నానికి పూనుకుందన్నారు. జాతీయ రహదారుల్లో ఇప్పటికే పూర్తిగా టోల్గేట్లు ఉండగా, రాష్ట్ర రహదారుల్లోనూ ఏర్పాటు చేయాలని భావించటం దారుణమన్నారు. భారతీయ న్యాయ సంహిత 106(1)(2) సెక్షన్లు పెట్టడం ద్వారా డ్రైవర్లను చిన్నపాటి తప్పులకు కూడా జైలుపాలవటం, లక్షల్లో జరిమానాలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా, ▶ 2లో

సహకార సంఘాల్లో స్తబ్ధత

- ఎన్నికలు పెట్టే అవకాశం లేనట్టేనా?
- వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం
- త్రిసభ్య కమిటీలు ఎంపికపై ఉత్కంఠ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘాల్లో స్తబ్ధత నెలకొంది. జిల్లాలోని 167 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలతో పాటు వివిధ మార్కెటింగ్ సొసైటీలకు ఏడేళ్లుగా ఎన్నికలు నిర్వహించలేదు. సహకార సంఘాల్లో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్నదీ ప్రశ్నార్థకమైంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో సహకార ఎన్నికలు జరిగాయి. 2018 జనవరిలో పాలక వర్గాల పదవీకాలం ముగిసింది. 2018లో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. పాలక వర్గాలను ఏడాది పాటు కొనసాగించారు. 2019లో వైసిపి అధికారంలోకి రాగానే ప్రత్యేక అధికారుల పాలన తీసుకువచ్చింది. రెండేళ్ల తరువాత ఏకంగా సహకార సంఘాల్లో తొలిసారిగా నామినేటెడ్ పద్ధతిన పాలకమండళ్లను నియమాకం చేపట్టింది. గతప్రభుత్వ హయంలో డిసిసిబి ఛైర్మన్‌గా రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిసిఎంఎస్ ఛైర్మన్‌గా వై.భాగ్యలక్ష్మీ పనిచేశారు. 2024లో ఎన్నికలు పూర్తయ్యేవరకు వీరు కొనసాగారు.

కూటమి ప్రభుత్వం హయంలో ఎన్నికలు జరుగుతాయని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఎదురుచూశారు. కానీ అనూహ్యంగా వైసిపి బాటలోనే టిడిపి అడుగులు వేయడంతో



కూటమి నేతలు నిరాశకు గురయ్యారు. డిసిసిబి ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, డిసిఎంఎస్ ఛైర్మన్‌గా వడ్రాణం హరిబాబును టిడిపి అధిష్టానం ఎంపిక చేసింది. దీంతో ఇప్పట్లో ఎన్నికలు జరగవన్న భావనతో గ్రామ స్థాయిలో కూటమి నాయకులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలపై దృష్టి సారించారు. ప్రాథమిక సహకార సంఘాల్లో కూడా ముగ్గురు సభ్యులతో నామినేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఇందుకు సంబంధించి త్వరలో టిడిపి అధిష్టానం నిర్ణయం ▶ 2లో



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

'పది' సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, దూర విద్య పరీక్షలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టరేట్‌లోని డిఆర్ఓ చాంబర్‌లో ఆయన మంగళవారం సమీక్షించారు. పరీక్షలు ఈనెల 19వ తేదీ నుండి ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ జరుగుతాయని, జిల్లాలో 4,224 మంది విద్యార్థులు 27 కేంద్రాల్లో హాజరవుతున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలు 19వ తేదీ నుండి 24వ తేదీ వరకూ జరుగతాయన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో 971 మంది విద్యార్థులు 6 కేంద్రాల్లో రాస్తారని చెప్పారు. వేసవి ఎండలు దృష్ట్యా పరీక్షా కేంద్రాల ▶ 2లో

ప్రపంచస్థాయిలో కొండవీడుకోట అభివృద్ధి

కేంద్ర మంత్రికి ఎంపీ, ఎమ్మెల్యే విజ్ఞప్తి - 2 లో

20న ఆటోల బంద్

(మొదటి పేజీ తరువాయి)

అప్పులు చేసి, వాహనాలు కొనుక్కొని స్వయం ఉపాధి పొందుతుంటే ప్రభుత్వాలు రకరకాల ట్యాక్స్‌ల పేరుతో వారినీ దోచుకుంటున్నాయని విమర్శించారు. పెట్రోలు, డీజిల్ రేట్లు ఇప్పటికే భారీగా పెరిగాయని, వాహనాలకు ఫిట్‌నెస్ తనిఖీలను ప్రైవేటు వారికి అప్పగించారని చెప్పారు. డ్రైవర్లకు కేరళ తరహా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిఒ 21 రద్దు చేసి, ఆటో డ్రైవర్లకు కొత్త వాహనాలు తీసుకోవటానికి రుణసదుపాయం కల్పించాలని కోరారు. సమావేశంలో ఆటో యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఎస్.కె.మస్తాన్‌వలి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, నగర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నగర కార్యదర్శి కె.శంకర్, మురళి, రాంబాబు, రాములు పాల్గొన్నారు.ఔ

'పది' సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్‌ఒ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

వద్ద సురక్షితమైన తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ వారు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లతోపాటు, మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలన్నారు. సమావేశంలో డిఇఒ సి.వి.రేణుక, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ కె.వెంకటరెడ్డి, జిఎంసి డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సహకార సంఘాల్లో స్తబ్ధత

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుని ఒక్కో సంఘానికి మూడు పేర్లు సూచించమని ఎమ్మెల్యేలను కోరనున్నట్టు తెలిసింది. కొన్నిసంఘాల్లో జనసేనకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిసింది.

గత ప్రభుత్వ హయాంలో సహకార సంఘాల్లో పరిపాలన అంతా అస్తవ్యస్తంగా మారింది. నామినేటెడ్ ప్రాతిపదిక పదవులు పొందిన కొంత మంది పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. డిసిసిబి ద్వారా పలు సంఘాల నుంచి పెద్ద ఎత్తున అక్రమంగా రుణాలుపొందారని ఆరోపణలు వచ్చాయి. గత ప్రభుత్వ హయంలోనే విచారణ ప్రారంభమైంది. నకిలీ ఆధార్ కార్డులు ఉపయోగించి రైతులపేరున అక్రమాలు రుణాలు పొందారన్న ఆరోపణలపై దాదాపు 20 సొసైటీలపై పోలీసులు కేసులు నమోదు అయ్యాయి. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం సహకార సంఘాల్లోని రికార్డులన్నీ కంప్యూటీకరించాలని నిర్ణయించింది. రుణాలు మంజూరుపై కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుదని పలువురు నేతుల అభిప్రాయపడుతున్నారు. అయితే ఎన్నికల నిర్వహణ కన్నానామినేటెడ్ పద్ధతిలోనే కమిటీలను ఎంపిక చేయాలని నిర్ణయం తీసుకోవడంతో గ్రామ స్థాయిలో పదవులు ఎవరెవరికి వస్తాయన్నదీ చర్చనీయాంశంగా మారింది.

సీబీఎస్ఈ ఫలితాల్లో విజ్ఞాన్ విజయకేతనం


కె. సంపత్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

2024 – 25 విద్యా సంవత్సరం పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో విజయకేతనం ఎగరవేశారని గుంటూరు ఎల్‌ఐసి కాలనీలోని విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. తమ స్కూలు విద్యార్థి కె. సంపత్ రెడ్డి 500 మార్కులకు 483 మార్కులు సాధించారని, రావడ హనీష్ 477 మార్కులు సాధించారని తెలియజేస్తూ.. పాఠశాలకు సంబంధించి 450 మార్కులకు పైన 10 మంది విద్యార్థులు, మొత్తం 400 మార్కులుపైన 40 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, జోనల్ ఇన్‌ఛార్జి అనురాధ, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు

కడతేరిన కలలు..కూలీల కన్నీటి ప్రయాణం..

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రిలో చేర్చారు. డ్రైవర్ పరిస్థితి విషయమంగా ఉండడంతో గుంటూరుకు తరలించగా చేయి విరిగిన శివమ్మను మార్కాపురం తరలించారు.

అనాథలైన నలుగురు బిడ్డలు

రామిరెడ్డి, సుబ్బమ్మ దంపతులకు రెండెకరాల పొలం ఉన్నా పంటలు సరిగా పండకపోవడంతో కూలిపనులే ఆధారంగా జీవిస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు కాగా ఒక కుమార్తె అరుణకు వివాహమైంది. కుమారుడు రమణారెడ్డి బీటెక్ పూర్తిచేయగా మరో కుమార్తె సబిత బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. రామాంజి, అకమ్మ దంపతులది వెల్దుర్తి మండలం దావుపల్లి గ్రామం కాగా బతుకుదెరువు కోసమని గడ్డమీదపల్లిలో చుట్టాల వద్దకు పనులు చేసుకుంటున్నారు. వీరికి ఐదేళ్ల, మూడేళ్ల వయస్సున ఇద్దరు పిల్లలున్నారు. ఈ రెండు కుటుంబాలు నిత్యం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవే. కుటుంబ పోషణతోపాటు పిల్లలను బాగా చదివించాలంటే నిత్యం పనులు చేయాలని భావించిన ఈ కుటుంబాలు గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోనూ దొరికిన పనులన్నీ చేస్తుంటారు. ప్రమాద సమాచారం అందుకున్న మృతుల కుటుంబీకులు వినుకొండ ఆస్పత్రికి చేరుకున్నారు.. ఎంత కష్టమైనా చేస్తాం.. మీరు బాగా చదువుకోండి.. మా కష్టం మీకు రాకూడదు.. అని ధైర్యం చెప్పిన తమ తల్లిదండ్రులు విగతజీవులుగా పడి ఉండడాన్ని చూసి రామిరెడ్డి, సుబ్బమ్మ బిడ్డలు కన్నీరు మున్నీరుగా విలపించారు. తాము ఎదిగి మిమ్మల్ని సుఖంగా చూసుకునే అవకాశమూ లేకుండా చేశారని... రోధిస్తుంటే ఓదార్చడం ఎవరివల్ల కాకపోయింది. మరోవైపు తమ జీవితంలో ఎంతటి ఉపద్రవం జరిగిందో ఊహించలేని రామాంజి, అంకమ్మ బిడ్డలు ఇళ్ల వద్ద అమాయకపు ఏడుపులు, అమ్మ కావాలి.. నాన్న కావాలి.. అనే అర్తనాథాలు అందరి కళ్లనూ చెమర్చాయి. గుండెలను ద్రవింపజేశాయి.

జీవీ ఆంజనేయులు పరామర్శ

వినుకొండ ప్రభుత్వాస్పత్రిలో మృతదేహాలను ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు, టిడిపి యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్సన్‌బాబు, గుంటూరు డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సదర్శించారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న జీవీ ఆంజనేయులు

మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ స్పందించారని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. టిడిపి తరుపున ఒక్కొక్కరికి రూ.10 వేలు, క్షతగాత్రులకు రూ.5 వేలు చొప్పున తక్షణ సాయాన్ని అందించారు. తొలుత ప్రమాద స్థలికి వినుకొండ సిఐ శోభన్‌బాబు, రూరల్ సిఐ ప్రభాకర్, ఎస్‌ఐలు స్వర్ణలత, వెంకటక్రిష్ణ చేరుకుని మృతదేహాలను, క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలింపజేశారు. బొలెరో వాహనం రోడ్డుకు అడ్డుగా పడి ఉండడంతో వాహన రాకపోకలు నిలిచాయి. దీంతో పోక్లెయినర్‌ను పిలిపించి పక్కకు తీయించి వాహన రాకపోకలను పునరుద్ధరించారు. ప్రమాదంపై కేసు నమోదు చేశారు.

ప్రపంచస్థాయిలో కొండవీడు కోట అభివృద్ధి

కేంద్ర మంత్రికి ఎంపీ, ఎమ్మెల్యే విజ్ఞప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

కొండవీడు కోటను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఈమేరకు ఢిల్లీలో మంగళవారం కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి కొండవీడుకోట అభివృద్ధిపై చర్చించారు. గొప్ప సాంస్కతిక వారసత్వ సంపదగా కొండవీడుకోటను జాతీయ వారసత్వ సర్క్యూట్ లో చేర్చాలన్నారు. జాతీయ అంతర్జాతీయ పర్యాటకుల ఆకర్షణే ధ్యేయంగా కోటకు ఇన్ క్రెడిబుల్ ఇండియా, దేఖో అప్నా దేశ్ విభాగాల్లో మంచి ప్రాచుర్యం కల్పించాలని కోరారు. గొప్ప సాంస్కతిక చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగిన కొండవీటు కోట అభివద్ధికి సహకరించాలని, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అతిసమీపంలో ఉన్న కోట ప్రాంతం సహజసిద్ధమైన సరస్సులతో ఆధ్యాత్మిక, సాంస్కతిక కార్యకలాపాలకు అనువైన ప్రదేశమని ఈ ప్రాంత అభివద్ధిపై కేంద్రం ప్రత్యేక దష్టి పెట్టాలని గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరారు. గతంలోనే రూ.40కోట్లతో కొండవీడు కోట ఘాట్ రోడ్ అభివద్ధి చేసినట్టు వివరించారు. కొండవీడు కోటను జాతీయ వారసత్వ సర్క్యూట్ లో చేర్చాలని, తద్వారా దాని ఖ్యాతి అంతర్జాతీయస్థాయిలో ఇనుమడిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. కోటను సందర్శించడానికి వచ్చే పర్యాటకులకోసం ఫుడ్ కోర్టులు, రోప్ వే మార్గం, పురావస్తు మరియు పర్యాటక మౌలిక వసతుల కల్పనకు కేంద్రం నుంచి ఉదారంగా నిధులు వచ్చేలా చూడాలని ప్రత్తిపాటి షెకావత్ ను కోరారు. కోట యొక్క సమగ్రత, విశిష్టతను కాపాడటానికి కేంద్ర పురావస్తు విభాగం, సర్వే



ఆఫ్ ఇండియా సహకారంతో కోట నిర్మాణం, గోడలు, అక్కడ ఉన్న సహజ సిద్ధమైన సరస్సులు, చారిత్రత కట్టడాల పునరుద్ధరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. పర్యాటకుల్ని ఆకర్షించడానికి లైట్ మరియు సౌండ్ షోలు, గైడెడ్ హెరిటేజ్ వాక్ లు, వారాంతపు సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణపై తక్షణమే కేంద్ర పర్యాటక శాఖ దష్టి పెట్టాలని కేంద్రమంత్రిని ప్రత్తిపాటి అభ్యర్థించారు.

సీబీఎస్ఈ ఫలితాలలో వివేకనంద సెంట్రల్ స్కూల్ విజయఢంకా



ప్రజాశక్తి - తెనాలి

సీబీఎస్ఈ 10వ తరగతి, ప్లస్ టు ఫలితాలలో స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాల ఆవరణలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంగళవారం అభినందించిన అనంతరం డైరెక్టర్ డాక్టర్ వీరనారాయణ రావు వెల్లడించిన వివరాల ప్రకారం షేక్ ఆరిఫున్నీసా బేగం 500 మార్కులకు గాను 489 మార్కులు సాధించి సత్తా చాటిందన్నారు. ఆమెతోపాటు జవ్వాది లిఖిత, కార్తీక్, మైలా చంద్రహాసిని 95 శాతం మార్కులు , బి లక్ష్మి సుజాత, వై మనోహర్, ఎ భీమల్ రాజేంద్ర, బషీరున్నీసా 92 శాతం సాధించారు. అదేవిధంగా ప్లస్ టు ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎ దేవికాశాయి 94%, బైపీసీలో కొడాలి శ్రీ అంజన 93.6% సాధించారు. పదవ తరగతి, ఇంటర్, జేఈఈ మెయిన్స్ వంటి పరీక్షలలో వివేక విద్యార్థుల ప్రభంజనం కొనసాగుతుందని వీరనారాయణ చెప్పారు.

ఈ నెల 21న జాబ్‌మేళా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం లోని కష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఈ నెల 21 న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఈ.తమ్మాజిరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహేంద్ర, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్, మాస్టర్ మైండ్, గోదావరి ఆంధ్ర కర్పోరేటివ్ బ్యాంక్, ఆపేక్స్ సొల్యూషన్,వి చేంజ్ సొల్యూషన్ , అక్రో సాఫ్ట్ సోలుషన్స్ మరియు హెట్రో డ్రగ్స్ వంటి 20 కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయన్నారు. జీతం వారి విద్యార్హతను బట్టి



సుమారు రూ 10 వేలు నుండి రూ 40 వేలు వరకు ఉంటుందన్నారు. జాబ్ మేళా లో ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటియఐ, డిగ్రీ, బి.టేక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి విభాగాల వరకు చదువుకున్న 18 నుండి 45 ఏళ్ల లోపు యువతి యువకులు అర్హులన్నారు. అభ్యర్థులు బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.https://naipunyam.ap.gov.inనందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9160200652, 9100566581, 7702921219 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.



నారాకోడూరు వద్ద వాహన తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు

నారా కోడూరు సెంటర్ వద్ద మంగళవారం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, గుంటూరు 2 డిపో, తెనాలి డిపో ఆర్టీసి అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు టి.రాఘవరావు, ఎన్.గోపాల్ మాట్లాడుతూ.. సరైన పత్రాలు లేకుండా రోడ్డుపై వాహనాలు నడపరాదాని, హెల్మెట్ ధరించాలని, మితిమీరిన వేగంతో కూడళ్ళలో ప్రయాణించకూడదని చెప్పారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయణీకులను ఎక్కించరాదని హెచ్చరించారు. ప్రధాన కూడలి వద్ద వచ్చి, పోయే వాహనాలను, పాదాచారులను చూసుకుంటూ వేగాన్ని తగ్గించి నడపాలని, సిగ్నల్‌రూల్స్ పాటించాలన్నారు. ఓవర్‌లోడ్‌తో వెళుతున్న వెహికల్‌ను చెక్‌చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసి గుంటూరు 2 డిపో మేనేజర్ షేక్.అబ్దుల్ సలామ్, అసిస్టెంట్ మేనేజర్ జి.సాంబశివ, తెనాలి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఐ.జె.ప్రసాద్ ఉద్యోగులు పాల్గొన్నారు.


విస్తరణ పనులు పరిశీలించిన మేయర్

ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు విస్తరణను వేగవంతం చేయాలి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

ఏ.టి అగ్రహారం రోడ్డు విస్తరణ, చుట్టుగుంట చెరువు అభివద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయటానికి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశించారు. మంగళవారం నగర కమిషనర్ పులి శ్రీని వాసులు అధి టకారులతో కలిసి చుట్టుగుంట చెరువు దగ్గర నుండి కంకర గుంట ఆర్.యు.బి వరకు జరుగుతున్న విస్తరణ, అభివద్ధి పనులు పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.మేయర్ మాట్లాడుతూ అభివద్ధి పనులు సుధీర్ఘ కాలం కొనసాగితే ప్రజలు ఇబ్బందులు పడతారని, కనుక పనుల వేగవంతం చేయాలన్నారు. ఎ.టి అగ్రహారం రోడ్డు విస్తీర్ణం మాస్టర్‌ప్లాన్ మేరకే జరగాలన్నారు. విస్తరణ పూర్తి అయిన ప్రాంతాలలో తక్షణమే డ్రైన్, రోడ్డు, సెంట్రల్ డివైడర్ నిర్మాణం చేపట్టాలన్నారు. కోర్టు కేసుల వలన విస్తరణ నిలిచిన ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ల సహకారంతో మాట్లాడి, విస్తరణ జరిగేలా కషి చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ విస్తరణకు అంగీకారం తెలిపిన భవనాలను తొలగించటం, డ్రైన్, సెంట్రల్ డివైడర్ నిర్మాణానికి మార్కింగ్ పట్టణ ప్రణాళిక అధికారులు పూర్తి చేయాలన్నారు. పర్యటనలో యస్.ఈ నాగామల్లేశ్వరరావు, సిటీప్లానర్ రాంబాబు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, ఈ.ఈ కోటేశ్వర రావు, డి.సి.పి సూరజ్ కుమార్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, అడకా పద్మావతి, అచ్చాల వెంకట రెడ్డి పాల్గొన్నారు.

నేపాల్‌దేవ్ మరణం రవాణా కార్మికులకు తీరనిలోటు

ప్రజాశక్తి-గుంటూరు

ఆలిండియా రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు నేపాల్‌దేవ్ భట్టాచార్య మరణం రవాణా రంగ కార్మికులకు తీరని లోటని ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ అన్నారు.మంగళవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నేపాల్‌దేవ్ భట్టాచార్య చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులందర్నీ ఏకతాటిపైకి తీసుకురావటానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి నేపాల్‌దేవ్ అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.గంగాధర్, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మణరావు, దండా లక్ష్మీనారాయణ, ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు కురాకుల రాంప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్‌వలి, జి.శంకర్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.


నేపాల్‌దేవ్ చిత్రపటానికి నివాళి అర్పించిన నాయకులు

ఖరీఫ్‌కు ఎరువులు పూర్తిస్థాయిలో సిద్ధం

- వినియోగంలో రాష్ట్రంలోనే పల్నాడు రెండో స్థానం
- ఎరువులను పరిమితికి మించి అమ్మొద్దు
- రైతులకు ఈ-పోస్ ద్వారానే విక్రయించాలి
- ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహనాలో అధికారులు
- డీలర్లకు ఈ-పోస్ యంత్రాలు అందజేత



వ్యవసాయ అధికారులకు, డీలర్లకు ఇ-పోస్ యంత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న ఖరీఫ్‌లో జిల్లాకు అవసరమైన ఎరువులను పంటల సరళిని బట్టే కాకుండా పశుగ్రాసం, కూరగాయలు సాగు, బహువార్షిక పంటలను కూడా దృష్టిలో పెట్టుకుని సకాలంలో సరఫరా చేసేందుకు పూర్తి స్థాయిలో నిల్వలు సిద్ధం చేశామని గుంటూరు జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు విడివి కృపాదాస్ చెప్పారు. ఎరువుల నియంత్రణ చట్టం 1985, ఎరువుల వినియోగం అంశంపై నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా వ్యవసాయ సంచాలకులకు, మండల వ్యవసాయ శాఖ అధికారులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృపాదాస్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఇప్పటికే 59,877 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువుల నిల్వలు హోల్‌సేల్, రిటైల్, కంపెనీల గోదాములకు సరఫరా చేశామన్నారు. రిటైల్ డీలర్లు చట్టానికి లోబడి నిజాయితీగా వ్యాపారం చేయాలని చెప్పారు. ఎరువుల నియంత్రణ చట్టం-1985లోని క్లాజులు వివరిస్తూ... క్లాజ్ 5 ప్రకారం రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే తగు రశీదు ఇవ్వడమే కాక ఆధార్ సంఖ్యతో ఈ-పోస్‌లో నమోదు చేయాలని తెలిపారు. క్లాజ్ 35 ప్రకారం అధికారులు అడిగినప్పుడు అమ్మకపు నివేదికలు సమర్పించాలని, క్లాజ్ 28 సబ్ క్లాజ్‌లోని ఎరువుల నియంత్రణ అధికారి అధికారాలను వివరించారు. 2025-26 ఏడాదికి సంబంధించి కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీని ఇ-పోస్ పరికరాలు సరఫరాకు నోడల్ సంస్థగా నియమించారని, 590 మందికి నూతన ఇ-పోస్ పరికరాలు పంపిణీ చేశారు. పరికరాలు అందని రిటైల్ ఎరువుల వ్యాపారులకు త్వరలో అందజేస్తామన్నారు. యూరియా, డిఎపి, నానో, కాపర్, జింక్‌ను రైతులకు ఎరువులతో పాటు సరఫరా చేయాలన్నారు. రైతులకు అవసరం మేరకే యూరియా విక్రయించాలని స్పష్టం చేశారు. 1393 మంది డీలర్లను విచారించి నిబంధనలు మీరిన 334 మంది నుండి అపరాధ రుసుం కింద రూ.11 లక్షల 45 వేలు వసూలు చేసినట్లు తెలిపారు.

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ రీజినల్ బిజినెస్ హెడ్ కెఎస్ఆర్ చక్రవర్తి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 80 శాతం కోరమండల్ ఎరువులు వినియోగించబడుతున్నాయని చెప్పారు. పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ. మురళి మాట్లాడుతూ గతేడాది జిల్లాలో ఎరువులు సమస్య లేకుండా 3,05, 261 మెట్రిక్ టన్నులను రైతులకు సరఫరా చేశామన్నారు. రాష్ట్రంలోనే పల్నాడు జిల్లా ఎరువుల వినియోగంలో రెండో స్థానంలో ఉందని, హెక్టారు (రెండున్నర ఎకరాలు)కు 445 కేజీలు వివిధ పోషకాలను ఎరువుల రూపంలో వాడుతున్నారని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రైతులకు అవసరం మేరకే ఎరువులు అమ్మాలని డీలర్లకు సూచించారు. అనంతరం రిటైల్ ఎరువుల డీలర్లకు ఈ-పోస్ యంత్రాలను అందించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజన్, ప్రేమ్ కుమార్, సిహెచ్.రవికుమార్, వ్యవసాయ అధికారి పి.ప్రవీణ్ పాల్గొన్నారు.

రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ లేనివారికి ప్రత్యామ్నాయ పత్రాలను స్వీకరించాలి : గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరైన నేపథ్యంలో ఎంతోమంది వీటి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 6 రకాల రేషన్ కార్డుల సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రక్రియను గ్రామ సచివాలయంలో మాత్రమే కాకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడంపై నరసరావుపేట తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో వివాహితులుగా నూతన రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునే దంపతుల నుండి వివాహ ధ్రువీకరణ పత్రం కోరుతున్నారు. ఈ పత్రం లేని అనేక మంది దంపతులు రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మ్యారేజ్ సర్టిఫికెట్ లేని వారు సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి పొందాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని ఆన్లైన్ బ్రోకర్ మాఫియా రెచ్చిపోతుంది. లేట్ రిజిస్ట్రేషన్ మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం రూ.4-6 వేలకు పైబడి వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం, వివాహ ధ్రువీకరణ పత్రం లేని దంపతులు రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యామ్నాయ పత్రాలు లేకపోవడం వల్ల, వారు ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొందడంలో ఆటంకాలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, వివాహ ధ్రువీకరణ పత్రం లేని దంపతులకు ఇతర ధ్రువీకరణ పత్రాలను (వెడ్డింగ్ కార్డ్, నోటరీ, మ్యారేజ్ డిక్లరేషన్ ఫారం లేదా విఆర్వో లేదా తహశీల్ధార్ ద్వారా పొందిన ఇతర గుర్తింపు పత్రాలను) ఆధారంగా రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని, వివాహ ధ్రువీకరణ పత్రం లేని దంపతులకు రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు.



రెంటపాళ్లలో ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : జమండ్లమూడి లింగారావు జ్ఞాపకార్థం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని రెంటపాళ్లలో మూడ్రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మొత్తం 6 జట్లు పోటీ పడుతున్నాయి. పోటీలను డివైఎఫ్ఐ నాయకులు గణేష్, అనిల్, వీరయా, వెంకటేష్, మహేష్, డి.రవి, ఆదిత్య, లెనిన్ ఎస్ఎఫ్ఐ నాయకులు డి.అమూల్య, సాయికుమార్, సాయి సంజయ్, పండు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు జె.భగత్ పర్యవేక్షిస్తున్నారు.

అధికారులతో జెసి సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట రెవెన్యూ డివిజన్ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం సమావేశమయ్యారు. రీసర్వే, సివిల్ సప్లయిస్, ఇనాం భూములు, వెబ్‌ల్యాండ్ సవరణలు, నీటిపన్ను వసూళ్లు, 22-డీలేషన్స్, జిఒ 30, తదితర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ సమస్యలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఒ మురళి, ఎడి సర్వేయర్, డిఎస్ఒ, నరసరావుపేట ఆర్డివో, తహశీల్దార్లు, ఎంఎస్ఎస్‌లు, డిటిలు పాల్గొన్నారు.

రూ.125 కోట్లతో తాగునీటి పనులు

- పిడుగురాళ్లలో అన్ని సదుపాయాలతో ఎన్‌టిఆర్ బృందావనం
- రైల్వే బ్రిడ్జికి రేపు శంకుస్థాపన : ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు
- పట్టణ అభివృద్ధిపై ప్రముఖులతో సమావేశం



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్ల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం, సహకారం అవసరమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణ అభివృద్ధిపై ప్రముఖులతో స్థానిక జానపాడు రోడ్డులోని కళ్యాణ మండపంలో మంగళవారం సమావేశమైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే మూడు నాలుగు దశాబ్దాల పాటు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు రూ.125 కోట్లతో పనులు చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోని చెరువుకట్ట వద్ద ఎన్టీఆర్ బృందావనం ఏర్పాటు చేయబోతున్నామని, అందులో ప్రజలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్, యోగా కేంద్రం, లైబ్రరీ ఆడిటోరియం ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. పట్టణ సుందరీకరణకు కొండమోడు జంక్షన్, ఖలీల్ దాబా జంక్షన్ వద్ద వాటర్ ఫౌంటెన్ల ఏర్పాటు చేస్తామన్నారు. జానపద రోడ్‌లోని రైల్వే ఓవర్ బ్రిడ్జికి గురువారం శంకుస్థాపన జరగనుందని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరవుతున్నారని తెలిపారు. పిల్లుట్ల రోడ్డు వద్ద సెంట్రల్ డివైడర్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని, పిడుగురాళ్ల-కొండమోడు రోడ్డులో సెంట్రల్ డివైడర్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సమావేశానికి హాజరైన పలువురు మాట్లాడుతూ పిడుగురాళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని, త్వరలో మెడికల్ కాలేజీ నిర్మాణాన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. బుగ్గ వాగు రిజర్వాయర్ నుండి రూ.265 కోట్లతో దాచేపల్లి, గురజాల మండలాలకు శాశ్వత తాగునీటి సరఫరా చేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, జిల్లా పబ్లిక్ హెల్త్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, పట్టణ సీఐ వెంకటరావు, మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా

17 నుండి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 17, 18, 19 తేదీల్లో ఈస్ట్ క్రిస్టియన్ పల్లెలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని సిపిఎం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మంగళవారం తెలిపారు. పోటీలను ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో నిర్వహిస్తామని, చిలకలూరిపేట పట్టణంలోని తూర్పు మాలపల్లిలోని చంద్రమౌళి పార్క్ క్రీడా మైదానంలో మూడ్రోజులపాటు ఫ్లడ్‌లైట్ల వెలుగులో నైట్ మ్యాచ్ ఏర్పాటు చేశామని తెలిపారు. విజేతలకు 19వ తేదీన నిర్వహించే సుందరయ్య వర్ధంతి సభలో బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు, నాలుగో బహుమతిగా రూ.5 ఇస్తామని వివరించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సదుపాయాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి జట్టులో11 మంది క్రీడాకారులు మాత్రమే ఉండాలని, ఒక జట్టులో క్రీడాకారుడు మరో జట్టులో ఆడేందుకు వీలు లేదని, క్రీడాకారుడు 85 కిలోలకు మించి బరువు ఉండదరాదని వివరించారు. ఆసక్తి ఉన్నవారు తమ జట్లను ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు నమోదు చేసుకోవాలని, వివరాలకు సాతులూరి హనుమంతరావు : 9849794238, ఆంజనేయరాజు : 9573067224, సాతులూరి ప్రకాష్ : 9963373996, సాతులూరి బెంజమిన్ : 8688745866, శివగణేష్ : 6305407457కు సంప్రదించాలని సూచించారు.

వీర జవాను మురళి నాయక్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

ఆపరేషన్ సిందూర్‌లో వీరోచిత పోరాటం చేసి అమరుడైన భారత సైనికుడు మురళీనాయక్‌కు స్థానిక బార్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం ఘన నివాళు లర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.అజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే సైన్యంలో చేరి దేశం కోసం అశువులు బాసిన మురళి నాయక్ దేశ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఆయన త్యాగం, పోరాటపటిమ దేశ యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమలో సీనియర్ న్యాయవాదులు డి.జ్ఞానరాజ్‌పాల్, సయ్యద్ అబ్దుల్‌రహీం, పూజల వెంకటకోటయ్య, కళ్లం వీరభాస్కర్‌రెడ్డి, బి.శ్రీనివాస్‌బాబు, జె.విజయ్‌కుమార్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.




ఫిరంగిపురంలో ప్రచారంలో బి.లక్ష్మణరావు


దుగ్గిరాలలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

లేబర్‌కోడ్‌లతో కార్మిక హక్కుల హననం

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

లేబర్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఫిరంగిపురంలో పంచాయతీ వర్కర్స్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం వలి అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్ విధానాలను వేగవంతం చేసిందన్నారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరుగుతుందని, మరో ప్రక్క ఉపాధి గ్యారెంటీ లేకుండా ప్రభుత్వాలు కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నాయన్నారు. పంచాయతీ లాంటి వ్యవస్థల్లో శాశ్వత ఉద్యోగాలు లేకుండా టెండర్ పద్ధతిలో ఉద్యోగాలు ఉండటం, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో ఉద్యోగ భద్రత లేని వ్యవస్థను ప్రభుత్వమే ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఎనిమిది గంటల పని విధానం పోరాడి సాధించుకున్న దాన్ని నేడు లేబర్ కోడ్ల ద్వారా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సంఘం పెట్టుకొని సమస్యలు పై పోరాడేటటువంటి హక్కులు సైతం కాలరాయటంలో లేబర్ కోడలు కీలకమన్నారు. అందుకోసం అన్ని రంగాలలో ఉన్నటువంటి కార్మిక వర్గం లేబర్ కోడ్లను వ్యతిరేకించాలని, మే 20వ తారీకున జరిగే సార్వత్రిక సమ్మె ప్రదర్శనలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, శ్రావణ్, హనోక్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వారి విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20 తేదీన జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కోరారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని ముర్తుజ నగర్ షాదిఖానలో సోమవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు అంగన్వాడీలు ఆశా వర్కర్లు మధ్యాహ్నం భోజన కార్మికులు పంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. బిజెపి కార్మిక హక్కుల చట్టాలు రద్దు చేసిందని విమర్శించారు. కార్మికులు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు మాట్లాడే హక్కు లేకుండా లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని స్కీం వర్కర్లు గా పని చేసే వారికి గ్రాట్యుటీ 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. జెట్టి బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు పై బ్రహ్మేశ్వరరావు, జి శ్రీనివాసరావు బి అమ్మిరెడ్డి శివ నాగేశ్వరమ్మ వెంకటేశ్వరమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గ్రామీణ ప్రాంతాలలో నివసించే 60 సంవత్సరాలు నిండిన పేదలకు పదివేల రూపాయల పింఛను అందచేయాలని, ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో మంగళవారం ఉదయం ప్రజా సంఘాల నాయకులు ఈనెల 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మె జయప్రదానికై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతన చట్ట ప్రకారం కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల మేరకు రైతుల పండించిన పంటలకు సి 2 ప్లస్ ప్రకారం గిట్టుబాటు ధర చట్టబద్ధత తీసుకురావాలన్నారు. విద్యుత్ చట్ట సంస్కరణలను ఎత్తివేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగు సమ్మెలో కార్మికులు, రైతులు, కౌలు రైతులు , వ్యవసాయ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పేదలు పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చే విధంగా వ్యవహరించటం దుర్మార్గమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తాడేపల్లి మండలంలోని గ్రామాలు మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయ్యాయనే సాకుతో పథకం పనులు నిలిపివేయడం అన్యాయం అన్నారు. వెంటనే ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించి, 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు 600 రూపాయలు ఉపాధి హామీ కార్మికులకు ఇవ్వాలన్నారు. సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని అమలు చేయాలని, కార్మికుల మెడకు ఉరితాడుగా మారే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 20న సమ్మె జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మంగళగిరి మండల నాయకులు ఎం పకీరయ్య, గ్రామ నాయకులు బొప్పన గోపాలరావు, దోకిపర్తి రాజేంద్ర బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు పల్లపాటి సుబ్బారావు పాల్గొన్నారు.


చిర్రావూరిలో కరపత్రాలు పంపిణీలో జొన్నా శివశంకరరావు తదితరులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

: సార్వత్రిక సమ్మెలో కార్మికు లందరూ పాల్గొనాలని, ఉదయం నిర్వహించనున్న ర్యాలీలో అన్ని కార్మిక సంఘాలు తమ బ్యాన ర్లను ప్రదర్శిస్తూ సమ్మెను జయప్రదం చేయాలని తెనాలి సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం తెనాలి ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 18న ఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలు, స్వాతంత్ర ఫెడరేషన్లు సుదీర్ఘంగా చర్చించి కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నుండి కార్మికుల హక్కులను కాపాడటానికి సమ్మె తప్ప మరో మార్గం లేదని తెలిపారు. మే 20న ఒకరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు 17 డిమాండ్లతో పొందుపరిచిన నోటీసులు సమర్పించేలా నిర్ణయించినట్లు చెప్పారు. బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ యాక్ట్, కనీస వేతనాలు చట్టం, వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్ ను రద్దు చేశారని చెప్పారు. కార్మిక సంఘాలతో, పార్లమెంట్లో ప్రతిపక్షాలతో చర్చలు జరపకుండా 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసారన్నారు. వాటి స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. భవిష్యత్తులో కార్మిక సంఘాలు ఏర్పరుచుకోవడం సాధ్యం కాదని, ప్రస్తుత సంఘాలు పనిచేయటానికి అవరోధాలు ఏర్పడతాయని తెలిపారు. కార్మికుల పక్షాన, లేబర్ కోడ్, రద్దయిన చట్టాల కోసం ప్రభుత్వం పెదవి విపకపోవడం శోచనీయమన్నారు. సిఐటియు తెనాలి డివిజన్ నాయకులు షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ సంఘాలతో నిమిత్తం లేకుండా తెనాలి పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్క పౌరులు సమ్మెలో పాల్గొనాలని, ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.


మీడియాతో మాట్లాడుతున్న బాబుప్రసాద్


గుడివాడలో ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న సాంబిరెడ్డి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఉపాధి హామీ కూలీలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. మంగళవారం తెనాలి రూరల్ గ్రామం గుడివాడలో ఉపాధి హామీ పనుల కూలీలతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ అమలు జరిపితే కార్మిక సంఘాలు స్థాపించుకునే హక్కును కార్మికవర్గం కోల్పోతుందని తెలిపారు. కార్మికుల సమ్మెకు రైతు, కౌలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ హర్తాల్ కు పిలుపునిచ్చిందన్నారు. గతంలో ఉపాధి కూలీలకు వేసవి అలెవెన్సు మజ్జిగ, మంచినీరు, మెడికల్ కిట్లు ప్రభుత్వం పంపిణీ చేసేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని తెలిపారు. అందుకని కార్మిక వర్గాలకు మద్దతుగా ఉపాధి హామీ పథకం కూలీలు కూడా సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని గుంటూరు జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రకాష్ నగర్ లోని అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద డిమాండ్స్ ఉన్న బెడ్జిలను పెట్టుకొని విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా గుర్తించాలని, ఒప్పంద జీవోలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. పిహెచ్సిలో మీటింగ్ జరిగే సందర్భంగా టి ఏ లు, డిఏలు ఇవ్వాలని కోరారు. ఆశలకు సంబంధం లేని పనులు చేయించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు రేణుక, సుగుణ, విశ్రాంతమ్మ, బేబీ, క రుణ, విజయలక్ష్మి, విజయ్ శ్రీ, కెన్నా జ్యోతి , ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్స్ వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు డిమాండ్స్ ఉన్న బ్యాడ్జిలు పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు అని గుంటూరు జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మి తెలిపారు. మే 20 వ తేదీన సార్వత్రిక సమ్మె లో ఆశా వర్కర్స్ అందరు పాల్గొంటారని తెలియజేశారు




మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

కనీస వేతనాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కోరారు. పాగుంటూరు సిఐటియు కార్యాలయంలో మంగళవారం పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను మల్టీ పర్పస్ వర్కర్‌గా మార్పు చేసి కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని, 2019 ఫిబ్రవరి 13వ అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జిఒ 52ను అమలు చేసి, వేతనాలు పెంచాలని కోరారు. పంచాయతీ కార్మికుల్ని టెండర్లతో సంబంధం లేకుండా విధుల్లో కొనసాగించాలని 2017లో హైకోర్టు తీర్పు, జీవో నెంబర్ 551 ప్రకారం కనీస వేతనం, ఈపీఎఫ్, ఈఎస్‌ఐ అమలు చేయాలని 1999లో నాటి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అమలుకు నోచుకోలేదన్నారు. కార్మికులకు చెప్పులు, కొబ్బరి నూనె, గ్లౌజులు, యూనిఫామ్ చాలా పంచాయతీల్లో 4 సంవత్సరాల నుంచి ఇవ్వట్లేదని, దీంతో కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురై జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు.కార్మికులందరికీ రూ.21వేల జీతం ఇవ్వాలని కోరారు. ఆయా డిమాండ్ల సాధన కోసం పంచాయతీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు. సమావేశానికి నూతక్కి వీరయ్య అధ్యక్షత వహించగా టి.సంధ్య, ఎం.దుర్గ, వి వెంకటేశ్వరమ్మ, ఎస్.కె.సుభాష్‌చంద్రబోస్, ఆర్.వేణు తదితరులు పాల్గొన్నారు.


సమ్మె శిబిరంలో పాల్గొన్న సిహెచ్‌ఒలు

16వ రోజుకు సిహెచ్‌ఒల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె 16వ రోజుకు చేరుకుంది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సిహెచ్‌ఓల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపాటి లింగరాజు మాట్లాడుతూ ఎపిఎన్‌జిఒ రాష్ట్ర నాయకత్వంతో కలిసి వైద్య ఆరోగ్యశాఖ సెక్రెటరీని కలిసి సమస్యలు విన్నవిన్నంచిన నేపథ్యంలో ఎపిఎంసిఎ నాయకులతో సమావేశం పెట్టుకొని మాట్లాడుతామని సెక్రెటరీ హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శివారెడ్డి, విద్యాసాగర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిహెచ్‌ఓలు అడుగుతున్న వేతన సవరణ అంశం, పెండింగ్ బకాయిలు వంటివి గొంతెమ్మ కోర్కెలు కాదని లింగరాజు అన్నారు. 6 సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం పెరగకపోగా రెండు సంవత్సరాలుగా ఉన్న బకాయిలు కోసం ఇలా సమ్మె రూపంలో ప్రభుత్వానికి తమ బాధను వ్యక్తపరుస్తూ ఇప్పటికైనా వారి ఘోష, ఆవేదన, పట్టించుకొని పరిష్కరించాలని కోరారు. సమ్మె శిబిరంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఐటీయుసి నగర అధ్యక్షులు అంజిబాబు, ఏఐటీయూసీ ఆశా యూనియన్ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు రమణ, లక్ష్మి, నెల్లూరు జిల్లా ఏపీఎంసిప కో ఆర్డినేటర్, షేక్ ఆదిల్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌కి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎమ్‌సిఏ ట్రెజరర్ సంధ్య, జిల్లా నాయకులు జ్యోత్స్న, జహీర్, అబ్దుస్, భాస్కర్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.


వివిధ సంఘాల వారితో మాట్లాడుతున్న చైర్మన్ మదార్

చైర్మన్ మదార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ను పట్టణంలోని పలువురు ప్రముఖులు, ముస్లిం మైనారిటి నాయకులు, అభిమానులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్‌ను కలసిన పలువురు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మదార్ సాహెబ్ మాట్లాడుతూ ప్రజలందరీ సహకారంతో పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేనా సమితి, ఆర్యవైశ్య సంఘం, ముస్లిం మైనారిటీ పెద్దలు ఉన్నారు.

బాల్య వివాహాల నిరోధక చట్టం అమలు చేయాలి : సిడిపిఓ లీలావతి

ప్రజాశక్తి - దుర్గి

బాల్య వివాహాల నిరోధక చట్టం ఖచ్చితంగా అమలు చేయాలని మాచర్ల సిడిపిఓ లీలావతి అన్నారు. మంగళవారం స్థానిక జంగాల కాలనీ అంగన్వాడి కేంద్రం -3 వ సెంటర్లో కిశోర బాలికలకు కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికలకు 18, బాలుర్లకు 21 సంవత్సరాలు నిండాకే వివాహాలు చేయాలని ఆమె సూచించారు. 14 నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలను పనులకు పంపిస్తే నేరంగా పరిగణించాలని, 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని తెలిపారు. పోక్స్ చట్టం 2012 లైంగిక నేరాలు నుండి పిల్లలను రక్షించడానికి లైంగిక వేధింపులకు గురికాకుండా చూడడం, ఆపదసమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100 గురించి పిల్లలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల సూపర్వైజర్ నాగమణి నాగేంద్రం ఎమ్మెస్ కే, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

బాలికలు ఆరోగ్యం పట్ల, పరిశుభ్రతపట్ల ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ చట్టాలు పట్ల, లింగ వివక్ష పట్ల అవగాహన కలిగివుండాలని సిడిపిఓ బి.అరుణ అన్నారు. బొల్లాపల్లి మండలంలోని మూగ చింతలపాలెం గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో కిశోర దశ బాలికలకు కిషోర్ వికాసం - వేసవి సెలవులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కౌమార దశ బాలికలకు, వ్యక్తిగత శుభ్రత పట్ల, రక్తహీనత పట్ల, బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన పోస్కో చట్టం పట్ల, లింగ వివక్ష పట్ల, విద్యా నైపుణ్యాల అభివద్ధి, ఉన్నత ఆలోచనలు కలిగి ఉండడం, బాల్య వివాహాల గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడీ కార్యకర్త ఆయా ఏఎన్ఎం ఆశావర్కర్లు గర్భిణీలు బాలింతలు కిషోర బాలికలు పాల్గొన్నారు.

మానవ సేవా సమితి ఆధ్వర్యంలో యాచకుడికి అంతక్రియలు

ప్రజాశక్తి - వినుకొండ

అనాధ శవాలకు అన్ని వారై సాంప్రదాయబద్దంగా అంత్యక్రియలు చేస్తూ మానవ సేవా సమితి సభ్యులు మానవత్వం చాటుకుంటున్నారు. వినుకొండ పట్టణంలో ఎన్నో ఏళ్లగా యాక్షిస్తూ జీవిస్తున్న ఓ అనాధ వృద్ధుడు ఆదివారం వడదెబ్బకు గురై శివయ్య స్థూం సెంటర్ లో సొమ్మసిల్లి అపస్మారక స్థితిలో పడిపోయారు. యాచకుడి పరిస్థితిని గుర్తించిన మానవ సేవా సమితి అధ్యక్షులు పివి సురేష్ బాబు స్పందించారు. వెంటనే ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం మృతి చెందాడు. అంతక్రియ లకు అవసరమైన డబ్బు సభ్యులంతా చందా వేసుకొని సంప్రదాయబద్ధంగా దహన సంస్కారం చేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి చామర్తి భవాని శంకర్, సభ్యులు నాగార్జున (డీజే), జాబీర్, శ్రావణ కుమార్ (బన్నీ) తదితరులు పాల్గొన్నారు.

గాడి తప్పిన సచివాలయ వ్యవస్థ


తెరచుకోని కార్యాలయం తలుపులు


సిబ్బంది లేక ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మండలంలోని అమరావతి వన్‌లో సచివాలయం వ్యవస్థ గాడి తప్పింది. సిబ్బంది లేకపోవడం ఒక సమస్య అయితే... ఉన్న వారు కూడా సమయానికి రారు. ఒక వేళ వచ్చిన వారి సీట్లలో ఉండరు. వాళ్లకి ఇష్టం వచ్చినట్టు ఎక్కడ పడితే అక్కడకి వెళుంటారు. ఇదేమిటి అని అడిగితే మాకు పని ఉంది మేము బయటికి వెళ్తున్నాం అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతారు. కొత్తగా రేషన్ కార్డులు మార్పులు కోసం వచ్చిన అమరావతి ప్రజలని పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. రేపు రండి.. సర్వర్ పనిచేయటం లేదని సమాధానం చెబుతున్నారు. ఎంతో దూరం నుంచి వస్తున్న మాకు ఇక్కడి సిబ్బంది సరైన సమాధానం చెప్పకపోవడంతో పలుమార్లు కార్యాలయం చుట్టు తిరగాల్సి వస్తోందని అమరావతి గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సిబ్బంది సకాలంలో విధుల్లో ఉండి ప్రజలకు సేవలు అందించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

విద్యతోనే పేదరిక నిర్మూలన

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి -మాచర్ల రూరల్

విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించవచ్చునని ఎంఎల్ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల విడుదల అయిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో రాణించిన మాచర్ల పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఎంఎల్ఎని ఆయన క్యాంప్ కార్యా లయంలో మంగళవారం కలిశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అక్షరమన్నది అజ్ఞానాన్ని తొలగించడంతోపాటు పేదరికం దరిచేరకుండా చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో ఉండాలని అందుకు తగిన కృషిని గురువుల సహకారంతో కొనసాగించాలన్నారు. పదోతరగతి పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే జూలకంటి శాలువాలతో సన్మానించి, స్కూల్ మెమెంటోలను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు యాజమాన్యం రామకష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు, హరిష్ చంద్ర, పాఠశాల సిబ్బంది సైదారావు, అంజయ్య నాయక్, శ్రీలక్ష్మీరెడ్డి, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

త్వరలోనే వినుకొండకు డయాలసిస్ కేంద్రం

- రోటరీ క్లబ్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభంలో ఎమ్మెల్యే జీవీ


వైద్య పరికరాన్ని పరీక్షిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

త్వరలోనే వినుకొండకు డయాలసిస్ కేంద్రం వస్తుందని, రోటరీ క్లబ్ సహకారంతోనే అది నెరవేరుతుందన్నారు చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ ప్రతిపాదనకు సంబంధించి ప్రభుత్వం తరపున కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, డయాలసిస్ కేంద్రానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వ వైపు నుంచి కేటాయిస్తామని, రోటరీ క్లబ్ సభ్యులు నిధులు సమీకరణలో నిమగ్నం కావాలని సూచించారు. వినుకొండ ప్రాంతానికి డయాలసిస్ కేంద్రం అవసరం ఎంతో ఉందని, ఈ కార్యక్రమాన్ని సాధ్యమైనంత వేగంగా పూర్తి చేద్దామన్నారు. వినుకొండ పట్టణంలోని గంగినేని కల్యాణ మండపంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కాటూరి వైద్య కళాశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఆంజనేయులు ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల్లో నిపుణులైన వైద్యుల సహాయంతో ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఆర్డీవో మధులత, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

ఇన్నర్‌వీల్ క్లబ్ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భారతదేశంలో మధ్యవయసు స్త్రీలు ఎక్కువగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌కు బలౌతున్నారని ఒమేగా హాస్పిటల్ రేడియేషన్ ఒంకాలజిస్ట్ డాక్టర్ గీతా రుక్మిణి చెప్పారు. మంగళవారం రామకృష్ణ మెమోరియల్ నర్సింగ్ హెూమ్, ఇన్నర్‌వీల్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట సంయుక్త ఆధ్వర్యంలో, ఒమేగా కాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కాన్సర్ నిర్ధారణ పరీక్ష లు నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణ, పరిసరాల ప్రాంతాల నుంచి మహిళలు విశేషంగా తరలివచ్చారు. కార్యక్రమానికి వచ్చిన మహిళలకు ఒమేగా హాస్పిటల్ రేడియేషన్ ఒంకాలజిస్ట్ డాక్టర్ గీతా రుక్మిణి అవగాహన కల్పించారు. తొలినాళ్లలో గుర్తించలేకపోవడంతో ఏటా ఎంతోమంది మహిళలు వీటి బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ మహిళలకు ఎక్కువగా సోకే క్యాన్సర్లలో నాలుగోదన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడారు. అనంతరం డాక్టర్ వెల్లటూరి రాణి ఆధ్వర్యంలో మహిళలకి పరీక్షలు నిర్వహించారు. పట్టణంలో సీనియర్ గైనాకాలజిస్తులు డాక్టర్ కందిమల్ల జయమ్మ, డాక్టర్ కొల్లా హేమంతి దేవి, డాక్టర్ లావు అరుణలు మహిళలకు వచ్చే పలువ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల నుంచి అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.పెద్దబ్బాయి, డాక్టర్ ప్రఫుల్లాదేవి, డాక్టర్ నాగ హర్షిత, డాక్టర్ రేష్మ, డాక్టర్ శ్వేతతో పాటు ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గట్టు సరోజిని, నార్నే జయలక్ష్మి, రామకృష్ణ మెమోరియల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు

కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో యునెక్స్ట్ వారి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రస్తుత పోటీ రంగంలో విద్యార్థులు ఏ రంగంలో సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని మెళుకువలు తెలుసుకుని రాణించాలని కష్ణవేణి నర్సింగ్ కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పరిధిలోని కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో 25రోజుల నుండి జరుగుతున్న యు .ట్రైనింగ్ ప్రోగ్రామ్ సోమవారంతో ముగిసింది. చైర్మన్ రామ శేషగిరిరావు మాట్లా డుతూ యునెక్స్ట్ రాష్ట్ర యువతకు సాధికా రత కల్పించడమే లక్ష్యంగా ఉన్నతి ఫౌండేషన్ వృత్తి శిక్షణ - ఉపాధి నైపుణ్యాలను పెంచే కార్యక్రమమని ఆయన అన్నారు. కార్యక్రమం ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్, వృత్తి రీత్యా కావాల్సిన నైపుణ్యాలు, విలువలు, ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, వారి విద్యా నేపథ్యం ఆధారంగా వృత్తి శిక్షణలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ట్రైనర్ నాగూర్ మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలోని అంశాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ నూతలపాటి జ్యోత్స్న తెలిపారు. జిఎన్ఎం తృతీయ సంవత్సరం, బీఎస్.సి 4వ ఏడాది చదువుతున్న నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారన్నారు.


కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

టిడిపి నాయకుడు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలను టీడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వెంకటేశ్వర హాల్ దగ్గరనున్న మాచర్ల పట్టణ టిడిపి ఆఫీస్ వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు, టిడిపి నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, బండ్ల శ్రీనివాసరావు, బూతు ఇంచార్జీలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు.

ఇకనైనా మాజీ మంత్రి నోరు అదుపులో పెట్టుకోవాలి

మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు


యాగంటి మల్లి కార్జునరావు

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్ర మంత్రిగా పని చేసిన విడుదల రజిని సీఐ సుబ్బ నాయుడుతో పాటు పోలీసు వ్యవస్థను అవమానించేలా మాట్లాడటం సరికాదనీ, ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని మాచర్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోలీసులతో ఎలా వ్యవహరించాలో ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు. పోలీస్ కేసు నమోదైన వ్యక్తిని తన కారులో విడదల రజినీ దాచిపెట్టడంతో పాటుగా పోలీసులను అడ్డుకోవడం పెద్ద నేరం, రాజ్యాంగ విరుద్ధమని, పోలీసుల మనోధైర్యం దెబ్బతినేలా మాజీ మంత్రి వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇష్టానుసారం మాజీ మంత్రి మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. సీఐ సుబ్బనాయుడుతో పాటు పోలీసు వ్యవస్థను అవమానించేలా మాట్లాడుతున్న రజిని ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు.



చైర్‌పర్సన్‌కు సమస్యలు వివరిస్తున్న స్థానికులు

వార్డు సమస్యలపై చైర్పర్సన్ పర్యటన

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక మంగళవారం పర్యటించారు. స్థానిక రామలింగేశ్వరపేట 7, 9 వార్డులలో పర్యటించిన ఆమె జంపని కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను పరిశీలించారు. వాటి తొలగింపునకు శానిటరీ సిబ్బందికి సూచనలు చేశారు. 10వవార్డు పూలే కాలనీలో తాగునీటి సమస్యలను పలువురు ఆమె దృష్టికి తేవడంతో సమస్యను పరిష్కరించాల్సిందిగా ఎఇ సూరిబాబును ఆదేశించారు. ఐతానగర్ ఒకటి, 40 వార్డులలో ఆమె పర్యటించారు. స్థానికంగా ఉన్న పొట్టి శ్రీరాములు మున్సిపల్ పార్కులో లైబ్రరీ, కమ్యూనిటీ హాలులో సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. సమస్యలు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఒకటో వార్డు కౌన్సిలర్ గెడ్డటి సురేంద్ర, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు, ఏఈ సూరిబాబు, కె హరీష్ పాల్గొన్నారు.



వివరాలు తెలియజేస్తున్న అధికారిణి సంధ్యారాణి

రైతులు అన్నదాత సుఖీభవ పథకాన్ని నమోదు చేసుకోవాలి

వ్యవసాయాధికారిణి సంధ్యారాణి

ప్రజాశక్తి - పెదకాకాని

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పి. సంధ్యారాణి మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు, 1బి అడంగల్ ఆధార్ జిరాక్స్ కాపీలతో రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను ఈనెల 20వ, తేదీలోపుగా నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.

మనోవికాసానికి పుస్తక పఠనం దోహదం

ప్రజాశక్తి - తుళ్లూరు



పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

మనోవికాసానికి పుస్తక పఠనం దోహదపడుతుందని గ్రంథాలయాధికారి టి గిరిధర్ కుమార్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతోంది. మంగళవారం విద్యార్థులకు ఆన్‌లైన్ (యూట్యూబ్) ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇచ్చారు. పుస్తకాలు, దిన, మాస పత్రికలను చదివించారు. వేసవి శిక్షణ శిబిరాలలో ఎన్నో విజ్ఞానదాయకమైన అంశాలపై అవగాహన కల్పిస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎంఎంకె స్టేడియం ఆవరణలో టీడీపీ నేత కొత్తపల్లి శ్రీనివాసరావు అండ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నియమితులైన స్థానిక శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులను సోమవారం రాత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు టీడీపీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పాల్గొన్నారు. సభలో అతిథులు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుఖమంచి గిరిబాబు, తిరుమల శెట్టి మురళీకృష్ణను శాలువాలతో సత్కరించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'బీట్ ది హీట్' కార్యక్రమం విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్, కమిషనర్ తహశీల్దార్

ప్రజాశక్తి - తెనాలి

స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర, స్వచ్ఛ తెనాలి కార్యక్రమంలో భాగంగా ఈనెల 17న 'బీట్ ది హీట్' పేరిట నిర్వహించే స్వచ్ఛతా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ సంజన సింహ కోరారు. పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ బి శేషన్న అధ్యక్షతన బీట్ ది హీట్ కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి నెల మూడవ శనివారం ప్రజలకు స్ఫూర్తిదాయకమైన నినాదంతో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్న తట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రజల సహకారంతో తెనాలిలో శానిటేషన్ మెరుగుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఐటిసి డిజిఎం ఉమాకాంత్ మాట్లాడుతూ శానిటేషన్ మెరుగుకు ఏలూరు మున్సిపాలిటీలో గతంలో చేపట్టిన పలు కార్యక్రమాలని వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, అధికారులతో పాటు స్వచ్ఛంధ సేవా సంస్థలు భాగస్వాములు కావాలని అన్నారు. తహశీల్దార్ కెవి గోపాలకష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ కె హెలెన్ నిర్మల మాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వి లక్ష్మీపతి, సచివాలయాల శానిటరీ సెక్రటరీలు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రాడిజి విద్యాలయ్‌లో నూరుశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుంటూరు

బుడంపాడు సెయింట్ మేరీస్ పక్కన ఉన్న ప్రొడిజి విద్యాలయ్ విద్యార్థులు సిబిఎస్ఈ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 28 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూరు శాతం ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొదటి స్థానంలో ఎ.రామ్‌చరణ్ 96శాతం, వై.భవిష్యత్ 95 శాతం, షేక్.హఫీజ్ 94 శాతం మార్కులు సాధించారన్నారు. ప్రిన్సిపాల్ వై.రధీనీ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి, వాటిని విద్యతో అన్వయించి బోధన చేయటం వల్ల ఇటువంటి ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. కరస్పాండెంట్ ఎం.సూర్యకుమారి విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రుల్ని ప్రత్యేకంగా అభినందించారు.



ప్రతిభ చూపిన విద్యార్థులతో కరస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్

భూసమీకరణ పై గ్రామసభ

ప్రజాశక్తి -తుళ్లూరు

మండలంలోని హరిశ్చంద్రపురంలో మంగళవారం భూ సమీకరణ అంశంపై గ్రామసభ నిర్వహించారు.సభలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొంతమంది రైతులు మాట్లాడుతూ,రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని, ముందు భూములిచ్చిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కొమ్మినేని సత్యన్నారాయణ అనే రైతు మాట్లాడుతూ ఇప్పటికీ భూములిచ్చిన రైతులు పడుతున్న ఇబ్బందులు తాము పడేందుకు సిద్ధంగా లేమని అన్నారు. తనకు 30 ఎకరాల పొలం ఉందని, రాజధానికి ఇచ్చేందుకు సుముఖంగా లేనని అన్నారు. ముందుగా భూములిచ్చిన రైతులను బాగుచేశాక మావద్దకు వస్తే ఆలోచిస్తామన్నారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశాన్ని ప్రభుత్వం కేబినెట్లో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని చెప్పారు.రాజధానికి ఖచ్చితంగా చట్టబద్ధత వస్తుందని చెప్పారు. రైతులకు ఏ సమస్య వచ్చినా సిఎం వద్దకు వెళ్లి పరిష్క రిస్తానని చెప్పారు. సిఆర్‌డిఎ, ఇతర అధికారులు చేసే కొన్ని తప్పులు ప్రభుత్వ సంకల్పాన్ని ప్రభావితం చేయకూడదని అన్నారు. రైతుల అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రసంగం తరువాత కూడా కొంతమంది రైతులు అభ్యంతరాలు, అనుమానాలను వెలి బుచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని కుమారి కన్నుమూత


ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని మేడూరి కుమారి (72) సోమవారం రాత్రి అనారోగ్యంతో కన్ను మూశారు. ఆమె భర్త మేడూరి చంద్రబాబు, కుమారుడు కొన్ని సంవత్సరాలు కిందట చనిపోయారు. అప్పటి నుంచి కుమారి చిరు వ్యాపా రం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు మేడూరి పాములు కుమారికి మరిది అవుతారు. కుమారి మృతి వార్త తెలుసుకున్న సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి కుమారి భౌతికాయాన్ని మంగళవారం ఉదయం సందర్శించి నివాళులర్పించారు. సిపిఎం చిర్రావూరు గ్రామ కార్యదర్శి బొప్పన గోపాలరావు, నాయకులు డోకిపర్తి రాజేంద్రబాబు, మేడూరి పాములు, పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, మేడూరు ఆదిలక్ష్మి, సిపిఎం మంగళగిరి మండల నాయకులు మొసలి ఫకీరయ్య, టిడిపి గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు నివాళి అర్పించారు.



నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రభుత్వ హాస్టల్స్ స్థానంలో ఆదర్శ ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలి:కేసన



లోకేష్ కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

సమాజంలో నిరక్షరాస్యత- నిరుద్యోగితలను త్వరితగతిన నిర్మూలించాలంటే,తొలి దశలో ఎంతో ఉపయుక్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాల స్థానంలో, నూతనంగా ఆదర్శ ఆశ్రమ పాఠ శాలలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. మంత్రి నారా లోకేష్‌కు పలువురు బీసీ నేతలతో కలిసి వినతి పత్రం అందజేసినట్లుగా తెలిపారు. దేశంలో 33 శాతం నిరక్షరాస్యత, 50 శాతం పేదరికం ఉందని, అంతర్జాతీయ స్థాయిలో పెరిగిన శాస్త్ర-సాంకేతిక,నైపుణ్యాభివద్ధిని అందిపుచ్చుకునే స్థాయిలో ఈనాటి ప్రభుత్వ వసతి గృహాలు లేవన్నారు. దానికి తోడు ప్రస్తుత ప్రభుత్వ హాస్టళ్ల నిర్వహణ పై పర్యవేక్షణాధికారుల క్రమానుగతశ్రేణి ఏడు అంచలుగా ఉండి, వారి జీతభత్యాల రూపంలోను, నిరుపయోగమైన ఎన్నో ఖర్చులతో ప్రభుత్వానికి భారమై ,విద్యార్థులకు నిష్ప్రయోజనకరంగా తయారైనాయని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. వినతిపరష్ట్రం సమర్పిం చిన వారిలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ తూనుగుంట్ల బ్రహ్మానంద శర్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు,రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, రాష్ట్ర కోశాధికారి కన్నా మాస్టారు,గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తదితరులు ఉన్నారు.



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

161 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి 161 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎన్ సుబ్బారావు, పి ఏసుదాసు, ఎం. గురవయ్య, ఈ శారమ్మ, ఎం మరియమ్మ కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించి మాట్లాడుతూ 300 కుటుంబాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బి సూర్యప్రకాష్ రావు, ఎం శారద, డి సువర్ణ కుమారి, ఎం శివమ్మ, యు రమణ, ఎస్ కే ఇమాంబి, టి దుర్గ భవాని పాల్గొన్నారు.

బిటెక్ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల 3/4 మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు విడుదల చేశారు. 82శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు పున్ణ మూల్యాంకనం కొరకు మే 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షా ఫలితాలు, పరీక్షల సమగ్ర సమాచారం www.anu. ac. inలో లభ్యమవుతుందని శివప్రసాదరావు పేర్కొన్నారు.

బాలికల కోసం కిశోరి వికాసం

ప్రజాశక్తి - తెనాలి రూరల్

కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా మంగళవారం తెనాలి మండల పరిదిలో పలుచోట్ల కిశోరి వికాసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెనాలి సిడిపిఓ డాక్టర్ ఎం సునీత మంగళవారం పర్యవేక్షించారు. స్థానిక 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలల హక్కులు, రక్షణ, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ కె సౌజన్య శ్రీ మహిళా పోలీసు పి జ్యోత్స్న, అంగన్వాడీ కార్యకర్తలు ఇందిరా, అరుణకుమారి, ఎఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని దేవస్థానం ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన బైరపనేని జయమ్మ జ్ఞాపకార్థం వారి భర్త నరసింహారావు,కుమారులు సీతారామయ్య, మల్లికార్జునరావు ఉదయం దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు లక్ష రూపాయలు విరాళం అందించినట్లు లీలా కుమార్ తెలిపారు.

మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి టెలీ మానస్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యుపిహెచ్‌సి సెంటర్‌లో మంగళవారం మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో జాతీయ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ నిర్వహిం చారు. ఎయిమ్స్ హాస్పిటల్ సైక్రియాటిస్ట్ డాక్టర్ శ్రావణి నేతత్వంలో టెలిమానస్‌పై ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ.. జాతీయ టెలి మెంటల్ హెల్త్ వారి ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్తో టెలి మానస్ అనే ప్రోగ్రాం నిర్వహిస్తుందని అన్నారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు మీ సమీపంలో ఉన్న సైక్రియాటిస్ట్ డాక్టర్‌చే ఉచిత వైద్య పరీక్షలు పొందవచ్చని అన్నారు. డాక్టర్ పి అనుష మాట్లాడుతూఎయిమ్స్ మానసిక సైక్రియాటిస్ట్ డాక్టర్లచే యుపిహెచ్‌సి లోని ఆశాలు ఏఎన్ఎం లకు మానసిక వ్యాధికి సంబంధించిన లక్షణాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మంగళగిరి ఎయిమ్స్ సిఎఫ్ఎం వైద్యులు డాక్టర్ జగదీష్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సిబిఎస్ఈ పలితాల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు


లలిత శరణ్య


నిధి తోష్నివాల్


విజయసారథి

సిబిఎస్ఈ 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు నూరుశాతం ఫలితాలతో ప్రథమశ్రేణి మార్కులు సాధించారని అమరావతిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ చుక్కపల్లి రాకేష్ తెలిపారు. 12వ తరగతిలో శ్రీసాయి దరహాస్ ససగరం 96.2శాతం, కొమ్మనబోయిన మహేష్‌కుమార్ 94.2 శాతం, కౌశిక్ పబ్బిశెట్టి 91 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే పదవ తరగతిలో గుంటూరు జిల్లాలోనే అత్యధిక మార్కులతో మొదటి స్థానంలో చల్లా లలిత శరణ్య 98.4 శాతం, నిధి తోష్నివాల్ 97.4 శాతం, ఇపూరి విజయసారధి 96.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల ప్రో వైస్‌చైర్మన్ చుక్కపల్లి రమేష్, డైరెక్టర్‌లు చుక్కపల్లి రమేష్, చుక్కపల్లి ప్రియాంక, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఉషారాణి, ప్రిన్సిపాల్ రత్నమాల అభినందించారు.


ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న హనుమంతరావు, సాకేత్‌రామ్

సిబిఎస్ఈ ఫలితాల్లో భాష్యం బ్లూమ్స్ విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

సిబిఎస్ఈ 2025 ఫలితాల్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు సంచలన ఫలితాలు నమోదు చేశారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను మంగళవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 500 మార్కులకుగాను ఎస్‌కెఎం శ్రీహర్ష 492, ఎ.సాయినిఖిత 490, టి.అనీష్ 489, బి.లిఖిత్ మనోజ్ఞ 488, పి.శ్రీసాయిమిత్ర 488, ఎ.శ్రీహరిణి 488, యు.యశ్వంత్‌సాయి 486, కె.స్నిగ్ధ 485, ఎస్.మణి యశ్వంత్ 485, పియూష్ ఫోడికర్ 485, ఇ.రిషిక 485, డి.శ్రీహరిణి 486 మార్కులు సాధించారన్నారు. అలాగే 480 ఆపైగా 23 మంది, 470 ఆపైగా 63 మంది, 450 ఆపైగా 146 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ అభినందనలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్, ఉధ్యాయులు

సిబిఎస్ఈ ఫలితాల్లో కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పాఠశాల విద్యార్థులు సిబిఎస్ఈ పదవ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. 12వ తరగతిలో 70 మంది పరీక్షకు హాజరు కాగా 34 మంది ఫస్ట్‌క్లాస్‌లో, 14 మంది డిస్టింక్షన్‌లో మార్కులు సాధించారన్నారు. 10వ తరగతిలో 144 మంది హాజరు కాగా 127 మంది ఫస్ట్‌క్లాస్‌లో 64 మంది డిస్టింక్షన్‌లో పాస్ అయ్యారన్నారు. 15 మంది విద్యార్థులు 90శాతంపైగా మార్కులు సాధించారని అందులో పి.సాత్విక 500 మార్కులకుగాను 482 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రెటరీ ఉపాధ్యాయులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏఓ వెంకట్రావు, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ బి.శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ల్యాండ్ రికార్డుల డిజిటలైజేషన్‌పై వర్క్‌షాప్

హాజరుకానున్న పెమ్మసాని, అనగాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆధునిక సాంకేతికతతో కూడిన భూ రికార్డులను అందించడం కోసం వివిధ శాఖల అధికారులతో ఈనెల 15,16 తేదీల్లో గుంటూరులోని వెల్కం హోటల్‌లో వర్క్‌షాపునిర్వహించనున్నారు. గ్రామీణ అభివద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాపుజరగనుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునికీకరణ పేరుతో జరిగేఈ వర్క్‌షాపులో రాష్ట్ర అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ జయలక్ష్మి, కేంద్ర గ్రామీణ అభివద్ధి శాఖ సెక్రటరీ మనోజ్ జోషి, అలాగే వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇతర అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు హాజరు కానున్నరు.

16న ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 16న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డి.దుర్గాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. జాయాలుక్కాస్, స్విగ్గీ కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీ, బి.టెక్, ఎంబిఎ, పీజీ చదివి, 18-35 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరు కావాలన్నారు. ఆసక్తి ఉన్న వారు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్‌సైజుఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ ఇంటర్వ్యూలు జరుగతాయన్నారు. ఇతర వివరాలకు 9866822697 నంబరులో సంప్రదించాలన్నారు.

జెడ్‌పి ఆస్తును కాపాడండి

చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా



ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణతో పాటు భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఎంపిడివోలు, పరిపాలన అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రారంభోత్సవాలు ,సభలు సమావేశాల సమయంలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు . జిల్లా పరిషత్‌కు రావలసిన ఆదాయం విషయంలో జాగ్రత్త వహించాలని చెప్పారు. అదే విధంగా జిల్లా పరిషత్ కు సంబంధించి రేవుల వేలం పాటలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల రావలసిన బకాయిలు తదితర విషయాలను గురించి చర్చించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న కళ్యాణ మండపాలు షాపులు ఇతర ఆదాయ వనరులకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సీఈవో జ్యోతిబసు మాట్లాడుతూ జిల్లా పరిషత్తుకు సంబంధించిన బకాయిలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కృష్ణా నదిపై తిరిగే పడవల వివరాలను తెలుసుకున్నారు. వాటి వలన వచ్చే ఆదాయం గురించి అడిగారు. బకాయిలను త్వరగా వసూలు చేయాలని కోరారు ఆయా మండలాల సంబంధించిన ఆడిట్ ను త్వరితగతిన సమర్పించాలని సూచించారు. డిప్యూటీ సి ఈ ఓ కృష్ణ మాట్లాడుతూ ప్రతినెల ఇవ్వాల్సిన నివేదిక వివరాలను ఎంపీడీవోలను అడిగారు. అదే విధంగా యాన్యువల్ అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ రిపోర్ట్, పెండింగ్ లో ఉన్న బకాయిలను కోర్టులో ఉన్న కేసుల వివరాలు అడిగారు. వివిధ అంశాలపై పూర్ణచంద్రారెడ్డి, శోభారాణి ,తోట ఉషాదేవి నివేదిక సమర్పించారు. కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ పాల్గొన్నారు.

గుంటూరులో పోలీసుల విస్తృత తనిఖీలు

పర్యవేక్షించిన ఎస్‌పి సతీష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి



గుంటూరులోని పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ మంగళవారం పర్యటించారు. కొత్తపేట పోలీసు స్టేషన్‌పరిధిలో ఉదయమే కార్డన్ సెర్చ్ నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో నేరస్తుల కదలికలను కనిపెట్టి, వారిని నియత్రించేం దుకే ఈ తనిఖీలు చేస్తున్నట్టు ఎస్‌పి మీడియాకు తెలిపారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామిరెడ్డి తోట కాలనీలో ఆయన ఇంటింటి తనిఖీలను పర్యవేక్షించారు. నేరస్తుల కదలికలను కనిపెట్టి, అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధించడానికి సుమారు 80 మంది పోలీసు అధికారులు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని ఆయన తెలిపారు. సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు లేని 63 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సంబంధించిన వారు సరైన ధ్రువపత్రాలను పోలీస్ వారికి అందిస్తే వాటిని తిరిగి సంబంధిత యజమానులకు అందిస్తామని తెలిపారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైసెస్ అనే పరికరాలను ఉపయోగిం చి కొంతమంది అనుమానితుల వేలిముద్రలు, చేతి ముద్రలను పరిశీలించగా విజయనగరానికి చెందిన ఒక సెల్ ఫోన్ దొంగను కనిపెట్టి అదుపు లోకి తీసుకున్నారు. నలుగురు రౌడీషీటర్లు, ఇద్దరు సస్పెక్ట్ షీటర్లను పరిశీలించారు. గుంటూరు నగరంలో అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం. తరచుగా లాడ్జీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు మొదలగు ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపడు తున్నామన్నారు. ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, లాలాపేట సిఐ శివప్రసాద్, పాత గుంటూరు సిఐ సోమయ్య పాల్గొన్నారు.


అరండల్‌పేట పరిధిలో తనిఖీలు

అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లికార్జునపేట ఒకటవ లైన్ నుండి శారద కాలనీ 21వ లైన్ వరకు పాత, కొత్త నేరస్తుల నివాసాల పరిశీలనకు కాలినడకన వెళ్ళి, పర్యవేక్షించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల నివాసాల వద్దకు నేరుగా వెళ్ళి వారి నివాస ప్రాంతాలు, కార్యకలాపాలు తెలుసుకుని భవిష్యత్తులో ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరించారు. ప్రతి ఒక్క పాత, కొత్త నేరస్తుల పూర్తి వివరాలు పోలీస్ వారి రికార్డుల్లో ఉన్నాయని, వారిపై నిఘా పెడుతూ ఎప్పటికప్పుడు వారి కదలికలను కనిపెడుతూ ఎవరైనా నేరాలకు పాల్పడటానికి పూనుకుంటున్నారో ఆ సమాచారాన్ని తీసుకుంటున్నామని, వారికి తగిన రీతిలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హెచ్చరిస్తూ, ఈ విషయాన్ని గుర్తెరిగి కొత్త, పాత నేరస్తులు మంచిగా మసలుకోవాలనీ సూచించారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పి అరవింద్, సిఐ అలహరి శ్రీనివాస్, అరండల్‌పేట సిఐ ఆరోగ్యరాజు, ఎస్ఐ కృష్ణబాజీ, ప్రసన్న కుమార్,ఆంజనేయులు పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపం మాదల శకుంతల

ప్రజాశక్తి-గుంటూరు

సేవకు ప్రతిపూరం మాదల శకుంతల అని మాదల రత్నగిరిబాబు అన్నారు. మంగళవారం మాదల శకుంతల ప్రథమ వర్ధంతి కార్యక్రమం తారకరామ నగర్‌లోని మాదల శకుంతల భాస్కర్ నర్సింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, నిరాశ్రయులకు శకుంతల కుమారుడు రత్నగిరిబాబు, మనువడు మాదల చైతన్య, శ్రీరామ్ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు. పారిశుధ్య కార్మికులకు రాయపాటి శ్రీనివాస్ చేతులమీదుగా వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదల రత్నగిరిబాబు, మాదల చైతన్య, శ్రీరామ్ మాట్లాడుతూ మాదల శంకుతల పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని వివరించారు. పేదల ప్రజల కష్టాలను ఆమె కష్టాలుగా భావించే వారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పాటిబండ్ల శివాజీ, డాక్టర్ పూజ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


నూతన వస్త్రాలు అందచేస్తున్న రాయపాటి శ్రీనివాస్

విపత్తుల నుండి రక్షణపై కలెక్టరేట్‌లో నేడు మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

వరదలు, తుపానులు, అగ్నిప్రమాదాలు వంటివి సంభవించినపుడు తక్కువ నష్టం, ప్రాణహాని జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బుధవారం జిల్లా కలక్టర్ కార్యాలయంలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో డిఆర్ఓ ఖాజావలి విపత్తు నిర్వహణ శాఖ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ ఏ.లక్ష్మీకుమారి, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డితో కలసి మాక్ డ్రిల్‌పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మాక్‌డ్రిల్‌కు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలక్టరేట్‌లో జరిగే మాక్ డ్రిల్‌లో అగ్నిప్రమాదం సంభవిస్తే ఉద్యోగులు సురక్షిత ప్రదేశానికి చేరుకోవడం , ప్రమాదంలో చిక్కుకున్న వారిని, గాయపడిన వారిని సురక్షిత ప్రదేశాలకు అగ్నిమాపక శాఖ , పోలీసు శాఖ తరలించడం , క్షతగాత్రులకు వైద్య సహాయం అందించడం వంటి కార్యక్రమాలు ప్రాక్టికల్‌గా చేయడం జరుగుతుందన్నారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం మాక్ డ్రిల్‌ను విజయవంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్చార్జ్ డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రావణబాబు, డిసిహెచ్ఎస్ మయానా మజీదాబి , కలక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్ర రావు , అధికారులు పాల్గొన్నారు.